www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 26 మార్చి 2023
5
పశ్చిమ గోదావరి

నేడు, రేపు శృంగవృక్షం రైల్వేగేటు మూత

ప్రజాశక్తి - పాలకోడేరు

165 జాతీయ రహదారి మార్గంలో శృంగవృక్షం గ్రామ పరిధిలో ఉన్న రైల్వే గేటును ఈ నెల 26వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 27వ తేదీ ఉదయం 8 గంటల వరకూ మూసివేస్తున్నట్లు తహశీల్దార్ షేక్ హుస్సేన్ శనివారం తెలిపారు. రైల్వేట్రాక్ మరమ్మతుల్లో భాగంగా గేటును మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు, వాహనదారులు గమనించి సహకరించాలని కోరారు.

విన్నపాలు ఏకరువు.. భరోసా కరువు..!

దెందులూరు నియోజకర్గ సమస్యలపై ఎంఎల్ఎ విన్నపాలు
తన ప్రసంగంలో కనీసం ప్రస్తావించని సిఎం జగన్
గతంలో ఇచ్చిన హామీ కొల్లేరు రీసర్వేపైనా మౌనమే
భారీగా తరలింపుతో మహిళలకు తీవ్ర ఇబ్బందులు
ఎంఎల్సి, ప్రజాసంఘాల నేతల నిర్బంధం
ప్రతిపక్షాలపై విమర్శలు లేకుండా సాగిన ప్రసంగంపై సర్వత్రా చర్చ
బటన్ నొక్కి మూడో విడత ఆసరా నిధులు విడుదల

మహిళలకు చెక్కు అందిస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి/దెందులూరు

దెందులూరు నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలపై ఎంఎల్ఎ అబ్బాయిచౌదరి చేసిన విన్నపాలపై ముఖ్యమంత్రి నుంచి ఎటువంటి భరోసా దొరకకపోవడంతో నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. డ్వాక్రా సంఘాలకు మూడో విడత ఆసరా నిధులు విడుదల కార్యక్రమం దెందులూరులో శనివారం అట్టహాసంగా సాగింది. డ్వాక్రా మహిళలను స్కూల్, ఆర్టిసి బస్సుల్లో పెద్దఎత్తున సభకు తరలించారు. ఉదయం 10.37 గంటలకు సిఎం జగన్ దెందులూరులో సభావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. మంత్రులు, అధికారులు పెద్దఎత్తున సిఎంకు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి సభాస్థలికి చేరుకున్న జగన్ అక్కడ వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి మహిళలతో మాట్లాడారు. అనంతరం సభా వేదికపైకి చేరుకుని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ మూడో విడత ఆసరా నిధుల విడుదలకు సంబంధించి వివరాలను తెలిపారు. సామాన్యుని అభివృద్ధి లక్ష్యంగా, మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. సిఎం వచ్చిన ప్రతిసారీ జిల్లాలో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని వ్యాఖ్యానించారు.

సిఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

దెందులూరు ఎంఎల్ఎ అబ్బాయిచౌదరి మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి శంకుస్థాపన చేసిన పనులతోపాటు దీర్ఘకాలం వెంటాడుతున్న పలు సమస్యలను సిఎం ముందు ప్రస్తావించారు. ఎస్‌సి, బిసి ఏరియాలో 25 కిలోమీటర్ల మేర రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ దెబ్బతిన్నాయని, వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎస్‌సి ఏరియాలో శ్మశాన వాటికలను నాడు-నేడులో అభివృద్ధి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలోని వీరంపాలెం, పాత కొత్తముప్పరు వంతెనల నిర్మాణం చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో పామాయిల్, కోకో, ఆక్వా వంటి పంటలు పండుతున్నాయని ఎపిఐఐసి ల్యాండ్ అందుబాటులో ఉందని, ఎంఎస్ఎంఇ పార్క్ ఏర్పాటు చేయాలని, పెదవేగిలో ప్రస్తుతమున్న పామాయిల్ ఫ్యాక్టరీ పాతబడిందని, కొత్తది నిర్మించాలని కోరారు. గుడివాకలంక, కొవ్వలి, పెదవేగిలో జూనియర్ కాలేజీలు, దెందులూరులో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని అడిగారు. ఏలూరు కెనాల్ ఆధునికీకరిస్తే నియోజకవర్గ రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు. పోణంగి పుంతకు సంబంధించి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని, కొల్లేరు భూములకు సంబంధించి రీసర్వే చేయాలని విన్నవించారు. సత్యవోలు, కన్నాపురం, కొవ్వలిలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని కోరారు. పత్తికోళ్లలంకలో ప్రశాంత వాతావరణం నెలకొన్నట్లు వచ్చే ఎన్నికల్లో దెందులూరులో వైసిపి జెండా ఎగురవేస్తామని ఎంఎల్ఎ తన ప్రసంగంలో ప్రకటించారు. ఎంఎల్ఎ ప్రస్తావించిన ఏఒక్క అంశం, విన్నపంపై సిఎం తన ప్రసంగంలో స్పందించలేదు. దీంతో సభకు విచ్చేసిన దెందులూరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. 2002 మే నెలలో గణపవరం సభలో కొల్లేరు రీసర్వే చేయిస్తానని సిఎం హామీ ఇచ్చారు. అదే విషయాన్ని దెందులూరు ఎంఎల్ఎ మరోసారి ప్రస్తావించినా సిఎం నుంచి స్పందన లేకపోవడం కొల్లేరు ప్రజలను తీవ్ర నిరాశపర్చింది.

సిఎం ప్రసంగం 27 నిముషాలే

12.05 గంటలకు ప్రారంభమైన సిఎం జగన్ ప్రసంగం 12.32 గంటలకు ముగిసింది. కేవలం 27 నిముషాలు మాత్రమే ఆయన మాట్లాడారు. ప్రతి సభలోనూ టిడిపి, జనసేనపై తీవ్ర విమర్శలు గుప్పించే సిఎం జగన్ దెందులూరు సభలో మాత్రం ఎటువంటి రాజకీయ విమర్శలూ చేయకుండానే ముగించేశారు. రెండు రోజుల క్రితం జరిగిన ఎంఎల్‌సి ఎన్నికలపై సిఎం మాట్లాడతారని అంతా భావించారు. అటువంటి ప్రస్తావనే ఏమీ లేకుండానే సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత, కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, బి.ముత్యంనాయుడు, రోజా, పినిపే విశ్వరూప్, ఎంపీ కోటగిరి శ్రీధర్, పలువురు ఎంఎల్ఎలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


సిఎం జగన్‌తో మహిళల సెల్ఫీ

నిర్బంధాలు

సిఎం పర్యటన నేపథ్యంలో అరెస్టులు, నిర్బంధాలు కొనసాగాయి. ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీకి సిఎం పర్యటనకు అధికారులు ఆహ్వానం సైతం పలికారు. ప్రొటోకాల్ జాబితాలో ఆయన పేరు కూడా ఉంది. అయితే సిఎం పర్యటనకు ఆయన వెళ్లకుండా ఇంటి ముందు పోలీసులు పహారా కాసి గృహ నిర్బంధం చేసిన పరిస్థితి నెలకొంది. ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌ను ఆఫీసులో నిర్బంధించగా జిల్లా అధ్యక్షులు నరసింహాను నూజివీడు పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. సిఐటియు నిడమర్రు మండల నాయకులు రమణను పోలీసులు నిర్బంధించారు. సభాస్థలి సామర్థ్యానికన్నా అత్యధికంగా మహిళలను తరలించడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

దెందులూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి రూ.200 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పెదవేగి మండలంలో రూ.68.85 కోట్లతో నిర్మించనున్న జగన్నాథపురం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. పెదవేగి మండలంలో 42 గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.61.60 కోట్లతో నిర్మించనున్న సిడబ్ల్యుఎస్ స్కీముకు శంకుస్థాపన చేశారు. ముసునూరు మండలం బలివే వద్ద రూ.18.33 కోట్లతో నిర్మించనున్న డబుల్‌లైన్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. దెందులూరు మండలం విజయరాయి గ్రామంలో రూ.రెండు కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. దెందులూరులో రూ.2.78 కోట్లతో నిర్మించిన 30 పడకల సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించారు. దెందులూరు నియోజకవర్గంలో బిటి రహదారుల పున:నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.


ఆచంటలో మాట్లాడుతున్న జక్కంశెట్టి సత్యనారాయణ

కొనసాగిన చలో ఢిల్లీ ప్రచార జాతా

ప్రజాశక్తి - ఆచంట

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ జీపు ప్రచార జాతా స్థానిక కచేరీ సెంటర్‌కు శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా చలో ఢిల్లీ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్, ఉపాధ్యక్షులు ఇందుకూరి సూర్యనారాయణరాజు, ఎపి కౌలురైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు పాల్గొన్నారు.

గణపవరం: పిప్పరలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలోఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడతా ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, నేతలు గుత్తుల శ్రీను పి.గోవింద్, కె.సోమరాజు, కౌరు పెద్దిరాజు మామిడిశెట్టి రామాంజనేయులు, పెచ్చెట్టి నరసింహమూర్తి పాల్గొన్నారు.

తణుకురూరల్: చలో ఢిల్లీ జీపు ప్రచార జాతా పట్టణంలో కప్పల వెంకన్న సెంటర్, మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా జాతా నేతలు పివి.ప్రతాప్, జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు పి.దక్షిణామూర్తి, గుబ్బల గోపి, షేక్ వలీ తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ: చలో ఢిల్లీ ప్రచార జాతా రాక సందర్భంగా స్థానిక గోంగూర తూము సెంటర్లో సభ నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్, కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, రైతుసంఘం నాయకులు ఇందుకూరి సూర్యనారాయణరాజు, బొర్రా ధర్మారావు, ఎస్.వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, ఆవుల శ్రీనివాసరావు, షేక్ పాదుషా, కె.తులసి, గెద్దాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర: మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో చేపట్టే కార్మిక, కర్షక పోరాట ప్రదర్శనలో పాల్గొనాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ ప్రచార జాతా శనివారం మార్టేరు మీదుగా పెనుమంట్ర చేరుకుంది. ఈ సందర్భంగా 'మోడీ దొంగల బండి.. యమజోరుగా ఉందండి' అంటూ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి షేక్ వలీ పాట స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జాతా నేత జక్కంశెట్టి సత్యనారాయణ, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కూసంపూడి సుబ్బరాజు, వివిధ సంఘాల నేతలు కోడే శ్రీనివాస్‌ప్రసాద్, వాకపల్లి వెంకటరత్నం (గాంధీ), పోతు శ్రీను, దిద్దే వెంకట్రావు, చింతపల్లి లక్ష్మికుమారి, వెంకటరాజు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ స్ఫూర్తితో ఉద్యమం

17వ రోజు కొనసాగిన కలెక్టరేట్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - భీమవరం

మహాత్మాగాంధీ సత్యం, అహింస మార్గంలో నడిచారని, ఆయన స్ఫూర్తితో తమ న్యాయమైన ఉద్యమాన్ని ముందుకు సాగిస్తామని ఉద్యోగులు స్పష్టం చేశారు. ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర పిలుపులో భాగంగా భీమవరం కలెక్టరేట్ ఉద్యోగులు చేపట్టిన నిరసన శనివారం 17వ రోజు కొనసాగింది. కలెక్టరేట్ ఉద్యోగులు అక్కడి ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు వర్క్ టూ రూల్ పాటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు వై.దుర్గాకిశోర్, ఎస్.సుబ్రహ్మణ్యం, నిజాముద్దీన్‌షా, వివి.పెద్దిరాజు, పి.జగన్మోహన్, జి.కళ్యాణి, పి.గౌతమి, పివి.సాంబశివరావు, కె.సురేష్, సూర్యనారాయణరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతుల రక్తదానం అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ఒకరి రక్తం దానం ఆపదలో ఉన్న ముగ్గురి ప్రాణాలు కాపాడుతుందని, రైతులు ముందుకొచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం స్థానిక టౌన్‌హాల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, జిల్లా వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మంచి శుభ పరిణామమన్నారు. మానవ రక్తాన్ని తయారు చేయలేమని, రక్తదానం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు. తలసేమియా, రక్తహీనత కలవారికి, కేన్సర్ రోగులకు రక్తం చాలా అవసరమని అన్నారు. రక్తదాతలకు పండ్లు, ప్రశంసాపత్రాలను కలెక్టర్ అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఆర్‌డిఒ దాసి రాజు, డిఎంహెచ్‌ఒ డాక్టర్ బి.మహేశ్వరరావు, తహశీల్దార్ వై.రవికుమార్, ఐఆర్‌సిఎస్ ఛైర్మన్ డాక్టర్ ఎంఎస్‌వి.శివరామభద్రిరాజు, ఎపి వ్యవసాయాధికారుల సంఘం నేతలు, వ్యవసాయ శాఖాధికారులు, భీమవరం మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి యల్లమిల్లి నరసింహమూర్తి

ఉపాధ్యాయునిగా, నటునిగా, అభ్యుదయవాదిగా, గ్రామపెద్దగా సేవలు అమోఘం
నేడు వేంద్రలో నరసింహమూర్తి సంస్మరణ సభ
నాన్న ఆశయాలు కొనసాగిస్తాం : నరసింహమూర్తి కుటుంబ సభ్యులు


కుటుంబ సభ్యులతో యల్లమిల్లి నరసింహమూర్తి దంపతులు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - పాలకోడేరు

ఉపాధ్యాయునిగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి.. నటుడిగా కళారంగంలో నవరసాలు పండించి.. అభ్యుదయ భావాలతో సమాజంలోని రుగ్మతల తొలగింపునకు కృషి అందించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా అందరి మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వేంద్ర గ్రామానికి చెందిన యల్లమిల్లి నరసింహమూర్తి. యుటిఎఫ్ నేతగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుండి, సిపిఎం నాయకునిగా కార్మికులకు అండగా ఉండి, గ్రామంలో ఏ ఇబ్బంది వచ్చినా పరిష్కారం మార్గం చూపుతూ సమస్యలను సున్నితంగా పరిష్కరించడంలో యల్లమిల్లికి ఎవరూ సాటిలేరని ఆ గ్రామస్తులు చెబుతుండటం విశేషం. భౌతికంగా నరసింహమూర్తి మన మధ్య లేకపోయినప్పటికీ వివిధ రంగాలకు, సమాజానికి, గ్రామానికి అందించిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమని పలువురు చెబుతుండటం ఆయన ప్రత్యేకతకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.


యల్లమిల్లి నరసింహమూర్తి

వేంద్ర గ్రామానికి చెందిన యల్లమిల్లి నరసింహమూర్తిది (86) అతి సామాన్య కుటుంబం. ఆ గ్రామంలో 1938 జనవరి ఒకటో తేదీన యల్లమిల్లి సూరయ్య, చిట్టెమ్మ దంపతుల ఏకైక కుమారుడు నరసింహమూర్తి. ప్రాథమిక విద్య వేంద్ర ప్రాథమిక పాఠశాలలో, సెంకండరీ విద్య పాలకోడేరు హైస్కూల్‌లో అభ్యసించారు. అయితే నాటి నుంచి నరసింహమూర్తికి కళలపై మక్కువ ఏర్పడింది. ఏడో తరగతిలోనే ఇంగ్లీషు నాటికతో నరసింహమూర్తి కళారంగంలో అడుగుపెట్టారు. 1959లో సెకండరీ విద్యను పూర్తి చేసిన తర్వాత గణపవరం మండలం దేవర గోపవరం గ్రామానికి చెందిన కొప్పిశెట్టి వెంకన్న, సుబ్బమ్మ దంపతుల కుమార్తె సత్యవతిని వివాహం చేసుకున్నారు. 1960-62లో ఉపాధ్యాయ వృత్తి శిక్షణ పూర్తి చేసి 1964 ఏప్రిల్ 4న ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో చేరారు. ముళ్లపర్రు, వేల్పూరు, తోలేరు ఉత్తరపాలెం, గూట్లపాడు, కట్టావారిపాలెం పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ క్రమశిక్షణతో బాధ్యతగా ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది మంచి ఉపాధ్యాయునిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. నరసింహమూర్తి దంపతులకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె. వారు అచ్యుత సూర్య సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణమూర్తి (వైఎస్ఎన్.మూర్తి), సత్యనారాయణ, శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి. వీరిని ఉన్నత చదువులు చదివించి భవిష్యత్తుకు బంగారు బాట వేశారు. వైఎస్ఎన్.మూర్తి డెల్టా పేపర్ మిల్లులో పని చేస్తున్న సమయంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి మిల్లు యాజమాన్యం కార్మికుల పట్ల అవలంబించిన విధానాలపై నికరంగా పోరాడారు. ప్రస్తుతం సిఐటియు మండల కార్యదర్శిగా, సిపిఎం మండల నాయకులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నరసింహమూర్తి మిగిలిన కుమారులు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇటీవల నరసింహమూర్తి అనారోగ్యానికి గురికావడం, ఆపై వృద్ధాప్యం వెంటాడటంతో ఈ నెల 12న తుదిశ్వాస విడిచారు.

నటునిగా నరసింహమూర్తి

చిన్న వయస్సు నుంచే కళారంగంపై మక్కువ పెంచుకున్న నరసింహమూర్తి అటువైపు అడుగులు వేసి నటునిగా మంచి గుర్తింపు పొందారు. ఏడో తరగతి చదువుతుండగానే ఇంగ్లీషు నాటకంలో నటించిన నరసింహమూర్తి ఉపాధ్యాయునిగా పని చేస్తూ అనేక నాటకాల్లో పాత్రలకు తగ్గట్టుగా నటించి ప్రేక్షకులను అలరించి ఆలోచింపజేసేవారు. నరసింహమూర్తి నటించిన తిండి దొంగలు, గొడ్లకాడ, నిర్ణయ నాటికలు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చాయి. నవ్య కళానికేతన్ వ్యవస్థాపకులు, నిర్మాత, మాజీ ఎంపీ భూపతిరాజు విజయ్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో అనేక నాటకాలు ప్రదర్శించారు. రైల్వే ఉద్యోగి ఐవి.రావు దర్శకత్వంలో దొంగ రాముడు, ఛైర్మన్ నాటికలు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. దొంగవీరుడు, పట్టాలు తప్పిన బండి, ఆడది, చీడపురుగులు వంటి నాటికలు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి. కళాపరిషత్ ఆధ్వర్యంలో పరిషత్తుల్లో హైదరాబాద్, తిరుపతి, బళ్లారితో పలు పట్టణాల్లో ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు. ఎన్నో నాటకాలకు నిర్మాతగా వ్యవహరించారు.

యుటిఎఫ్ నేతగా పోరుబాటలో..

యుటిఎఫ్ ఆవిర్భావం నుంచి నరసింహమూర్తి యుటిఎఫ్ నేతగా అటు విద్యారంగ పరిరక్షణతోపాటు ఇటు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడారు. విస్సాకోడేరు సమితిగా ఉన్నప్పుడు ఆయన సాగించిన పోరాటాలు మరువలేమని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నేతలు తెలిపారు. ఒకపక్క ఉపాధ్యాయునిగా పని చేస్తూనే మరోపక్క ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో తనదైన శైలితో ముందుకు సాగేవారు. యుటిఎఫ్ నాయకుడిగా తోటి ఉపాధ్యాయులను ఏకతాటిపై నడిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

ప్రజలను చైతన్యపర్చడంలో ఆయనకు ఆయనే సాటి

నరసింహమూర్తి చిన్ననాటి నుంచి అభ్యుదయ భావాలు కలిగి ఉండటంతో సమాజంలో జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకున్నారు. సిపిఎం సానుభూతిపరునిగా ఉంటూనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని కార్మికులకు అండగా నిలిచిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందించేవారు. గ్రామంలో వివిధ సందర్భాల్లో మైక్ పట్టుకుని ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, సమాజంలో నిర్వర్తించాల్సిన కర్తవ్యాలు, సామాజిక అంశాలను జోడించి గ్రామస్తులకు అవగాహన కల్పించి వారిని చైతన్యపర్చడంలో కీలక భూమిక పోషించేవారు.

గ్రామానికి పెద్ద దిక్కుగా..

గ్రామంలో ఏ సమస్య ఏర్పడినా దాని పరిష్కారానికి గ్రామస్తులంతా నరసింహమూర్తి దగ్గరికి వచ్చేవారు. ఎటువంటి పెద్ద గొడవైనైనా అతి సున్నితంగా ఇరువురికి నచ్చజెప్పి సమస్య పరిష్కారానికి మార్గం చూపడం ఆయన పెద్దరికానికి నిదర్శనంగా చెప్పొచ్చు. కులమతాలకు అతీతంగా ఇరుపక్షాలను సముదాయించి మనమంతా ఒకటే అనే భావన అందరిలో తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ఎంతో ఉంది. ఎటువంటి సమస్యనైనా సామరస్యంగా వినాయకుడి గుడి వద్ద కూర్చుని పరిష్కరించేవారని గ్రామస్తులు చెబుతున్నారు. నరసింహమూర్తి అంటే చిన్నారులకు సైతం సుపరిచితమే.

నాన్న ఆశయాలు కొనసాగిస్తాం
నరసింహమూర్తి కుటుంబ సభ్యులు

నాన్న తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం శ్రమించారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నరసింహమూర్తి కుటుంబ సభ్యులు తెలిపారు. విద్య, వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని, భవిష్యత్తులో ప్రతిఒక్కరికీ ఇవి అందేవిధంగా ఆలోచన చేస్తామన్నారు. ముఖ్యంగా గ్రామంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామని చెప్పారు. గ్రామస్తులు నాన్న మీద పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా కుటుంబ సభ్యులమంతా ముందుకు సాగుతామన్నారు. ఆయన ఆశ సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

నేడు వేంద్రలో సంస్మరణ సభ

ఉపాధ్యాయ నేత, సిపిఎం నాయకులు యల్లమిల్లి నరసింహమూర్తి సంస్మరణ సభ ఆదివారం వేంద్రలో నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి ఎస్.అసిరియ్య తెలిపారు. నరసింహమూర్తి స్వగృహం వద్ద జరిగే సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, యుటిఎఫ్, సిపిఎం నేతలు, వివిధ పార్టీల ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆసరా మూడో విడత సొమ్ము ఖాతాల్లో జమ

జిల్లాలో 2,56,389 మంది సభ్యులకు లబ్ధి
నమూనా చెక్కును అందించిన కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ఆసరా పథకం మూడో విడత నిధులు రూ.266.67 కోట్లు డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. 25,878 స్వయం సహాయక సంఘాల్లోని రెండు లక్షల 56 వేల 389 మంది సభ్యుల ఖాతాల్లో ఈ సొమ్ము జమ చేసినట్లు వివరించారు. స్థానిక కలెక్టరేట్లో ఈ నిధులకు సంబంధించిన నమూనా చెక్కును శనివారం ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో 25,883 సంఘాలకు చెందిన 2,58,830 మంది సభ్యులకు రూ.266.71 కోట్లు, రెండో విడతలో 25,899 సంఘాలకు చెందిన 2,58,990 మంది సభ్యులకు రూ.267.18 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. జిల్లాలో మూడు విడతల్లో రూ.800.56 కోట్లు జమైనట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, డిపిఎం కె.శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పి.అరుణ కుమారి, ఉపాధ్యక్షురాలు దాసరి ప్రవీణ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

గుండె నిండా మమతానురాగాలు నింపుకొని,
మంచిని మానవత్వాన్ని అందరికీ పంచి,
ఎవరి మనస్సుకు కష్టం కలిగించకుండా
మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీరు...
మా మధ్య లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేకున్నాము.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని
సదా ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...


కీ॥శే॥ బొబ్బిలి కొండలరావు గారు
జననం: 16-09-1935
మరణం: 14-03-2023

భార్య: బొబ్బిలి ప్రమీల
కుమారుడు: వెంకటప్పయ్య
కోడలు: లలిత కుమారి
అల్లుడు: డా॥ అంకిరెడ్డి వీరయ్య
కుమార్తె: విమల
మరియు మనుమలు, మనుమరాళ్లు

పెద్దకార్యం: ది. 26-03-2023వ తేదీ కృష్ణా విలాస్ కళావేదిక, విజయవాడ రోడ్, రాజీవ్ సర్కిల్ దగ్గర, నూజివీడు, ఏలూరు జిల్లా.

అనధికార మందుల నిల్వలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో లైసెన్స్ లేకుండా మందులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఔషధ నియంత్రణ శాఖ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో జిల్లాలో ఔషధ నియంత్రణపై శనివారం కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో అనధికార మందులు నిల్వ ఉంచినవారిపై, అనుమతులు లేకుండా విక్రయించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌పి యు.రవిప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో అనధికార ఔషధాలు నిల్వ, అమ్మకం నియంత్రణకు డ్రగ్ నియంత్రణ అధికారులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

యువత పోరాడడం అలవర్చుకోవాలి

భీమవరం :భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించడం, పోరాడటం నేటి యువత అలవర్చుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు డి.పెద్దిరాజు, జి.ధనుష్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలో కొత్త బస్టాండ్ నుంచి ప్రకాశం చౌక్ వరకు విద్యార్థులు, యువతతో "అందరికీ విద్యా - అందరికీ ఉపాధి" నినాదంతో కాగడాల ప్రదర్శన నిర్వహించారు.

పెనుమంట్ర : నేటి యువత భగత్‌సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల ఆశయ సాధన కోసం పనిచేయాలని సిపిఎం మండల కార్యదర్శి కె.సుబ్బారాజు పిలుపునిచ్చారు. సిపిఎం పెనుమంట్ర శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభను శనివారం నిర్వహించారు.

కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు

పెనుగొండ :స్థానిక ఎస్‌వికెపి, డాక్టర్ కెఎస్‌రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రోడ్ సేఫ్టీ వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవివి.అప్పారావు మాట్లాడుతూ అందరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలన్నారు.

ఆంధ్రకేసరి విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

భీమవరం రూరల్ : ఒంగోలులోని విశ్వ విద్యాలయానికి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పేరును పెట్టడం చరితాత్మకమైన విషయమని, తొలి ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఆయన చేసిన సంస్కరణలు చెరగని ముద్రలని టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి అన్నారు. భీమవరంలో ప్రకాశం పంతులు విగ్రహం పెట్టాలని అనేక ఏళ్లుగా కోరుతున్నామని, ఇప్పటికైనా ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, కలెక్టర్ ప్రశాంతి స్పందించాలని కోరారు.

పాఠశాలలో సభావేదిక నిర్మాణం

కాళ్ల :ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, ఆయన సోదరుడు మంతెన పెదనరసింహమూర్తిరాజు తల్లిదండ్రుల పేరుతో సభావేదిక నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు గాదిరాజు వెంకటరామకృష్ణంరాజు అన్నారు. ఎమ్మెల్యే మంతెన రామరాజు స్వగ్రామమైన కలవపూడిలో వేటుకూరి వెంకట సుబ్బరాజు హైస్కూల్లో జరుగుతున్న సభావేదిక పనులను ఎమ్మెల్యే మంతెన రామరాజు శనివారం పరిశీలించారు. రామరాజు, పెదనరసింహమూర్తిరాజు ఆర్థిక సహకారం సుమారు రూ.పది లక్షలతో సభావేదికను నిర్మిస్తున్నారు.

టెండర్ విధానం రద్దు కోరుతూ ధర్నా

తణుకురూరల్ :ఎపి సీడ్స్ హమాలీ కార్మికుల పొట్టలు కొట్టే టెండర్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలో అగ్రిమెంట్ చేయాలని సిఐటియు ఉపాధ్యక్షులు అడ్డగర్ల అజయకుమారి, కామన మునిస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎపి సీడ్స్ వద్ద హమాలీ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీడ్స్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గార రంగారావు, పి.దక్షిణామూర్తి, రామకృష్ణ, శ్రీహరి, వరలక్ష్మి, మంగ, నాగమణి, త్రిమూర్తులు పాల్గొన్నారు.

గుంటూరు బాపనయ్య జీవితం ఆదర్శం

పలుచోట్ల వర్ధంతి సభలు

ప్రజాశక్తి - భీమవరం

గుంటూరు బాపనయ్య జీవితం ఆదర్శప్రాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో బాపనయ్య వర్ధంతి సభ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపనయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో, ఆ తరువాత ఏర్పడిన సిపిఎంలో కృష్ణా జిల్లా ప్రాంతంలో ఉద్యమాలను నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన పోరాట వారసత్వాన్ని, కృషిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంఠరావు, నాయకులు ఎం.ఆంజనేయులు, డి.త్రిమూర్తులు, జి.రఫాయేలు, నాగరాజు, రత్నకుమారి, లత పాల్గొన్నారు.



భీమవరం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో...

పెనుమంట్ర : ఓడూరులో బాపనయ్య చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నేతల నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.క్రాంతికుమార్, ఎన్.చిట్టిబాబు, గడ్డం సునీల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ పాల్గొన్నారు.

పాలకొల్లు : గుంటూరు బాపనయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ అన్నారు. బాపనయ్య చిత్రపటానికి సీనియర్ నాయకులు వలవల శ్రీరామమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జవ్వాది శ్రీనివాస్, అజయ్‌కుమార్, వై.కృష్ణారావు, జె.లక్ష్మి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: అలుపెరుగని పోరాటయోధుడు గుంటూరు బాపనయ్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా తాడేపల్లిగూడెం ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు అన్నారు. బాపనయ్య వర్ధంతి సభ మారంపల్లిలోని ఉపాధి హామీ పని ప్రదేశంలో నిర్వహించారు. ఇటుకలగుంట గ్రామంలో బాపనయ్య చిత్రపటానికి సిపిఎం మండల కన్వీనర్ పి.సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు.

ఆచంట : గుంటూరు బాపనయ్య తుది శ్వాస విడిచేవరకు కమ్యూనిస్టుగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. కచేరి సెంటర్‌లో ఆయన చిత్రపటానికి నేతలు పివి.ప్రతాప్, సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్, ఉపాధ్యక్షులు ఇందుకురి సూర్యనారాయణరాజు, సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, నాయకులు సిర్రా నరసింహమూర్తి, బొర్రా ధర్మారావు, సిర్రా విగ్నేశ్వరుడు పాల్గొన్నారు.

తణుకు రూరల్ : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేల్పూరులోని స్థానిక ప్రజా సంఘాల భవనంలో గుంటూరు బాపనయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు, నేతలు వాసా వెంకటేశ్వరరావు, విశ్వనాథం సుబ్బారావు, కరెళ్ల రాంబాబు, రామకృష్ణ, వీరభద్రరావు, శ్రీను, శ్రీనివాసు పాల్గొన్నారు.

పెనుగొండ: గాంధీ బొమ్మ సెంటర్‌లో బాపనయ్య చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, రైతు సంఘం కార్యదర్శి ఆకుల హరేరామ్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉండి : గుంటూరు బాపనయ్య జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్ అన్నారు. ఉండి సిపిఎం కార్యాలయంలో బాపనయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధనుకొండ శ్రీనివాస్, నాయకులు కిల్లారి తవిటినాయుడు, చీరల శేషు, మాదాసి గోపి, రామకూరి వెంకటరత్నం పాల్గొన్నారు.

ఫీజుల అక్రమ వసూలుపై ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి - తణుకురూరల్

సర్టిఫికెట్లు ఇవ్వటం కోసం కళాశాల యాజమాన్యం అక్రమ ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.వాసు అన్నారు. ఐటిఐ విద్యార్థుల నుంచి అక్రమ ఫీజులు వసూలను నిరసిస్తూ స్థానిక ఆకుల శ్రీరాములు ఐటిఐ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ తణుకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సాయి, ఎం.మణికంఠ మాట్లాడుతూ అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

పెనుమంట్ర :అందరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ ఆలమూరు సెక్టార్ సూపర్‌వైజర్ జి.ఆదిలక్ష్మి అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆలమూరు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద విద్యార్థులకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం తయారు చేసుకోవడం, వాటి విలువల గురించి శనివారం వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రదీప్‌కుమార్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు సుబ్బలక్ష్మి, కామేశ్వరి, వెంకట నరసమ్మ, మణికుమారి, నిర్మలకుమారి పాల్గొన్నారు.

గుట్టుగా ఎన్ఆర్ఇజిఎస్ పనుల తనిఖీలు

ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం

ప్రజాశక్తి - వీరవాసరం

సామాజిక తనిఖీలో ప్రతిని అందిస్తున్న సర్పంచి

జాతీయ ఉపాధి హామీ చట్టం సామాజిక తనిఖీలు గుట్టుగా సాగిస్తే ఎలా అంటూ మండల ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు. తనిఖీ నేపథ్యంలో నిర్వహించిన గ్రామ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వలేదంటూ ఎంపిటిసి సభ్యులు కొల్లేపర శ్రీనివాసరావు, యాళ్లబండి ఇందిర డ్వామా పీడీ రాజేశ్వరావు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన స్పందిస్తూ ఇక నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి పని వివరాలు, పని చేసే ప్రాంతాలను గ్రూపులో పెట్టాలని ఆదేశించారు. మత్స్యపురిలో ఫీల్డ్ అసిస్టెంట్‌ను రాజకీయ దురుద్దేశంతోనే నియమించలేదని ఆ గ్రామ సర్పంచి శాంతిప్రియ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావేదిక సాక్షిగా ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలంటూ మరో పంచాయతీ తీర్మానం ప్రతిని సర్పంచి శాంతిప్రియ డ్వామా పీడీకి అందించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించుకోవాలన్నారు. ప్రజావేదిక వద్ద సామానిక తనిఖీ బృందాలు పలు లోపాలను వేదిక ముందుంచారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, ఎంపిడిఒ ఉమామహేశ్వరావు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ చేపట్టాలి

పాలకోడేరు :మోగల్లు పంచాయతీ కార్యదర్శి వెంకటరాజు పంచాయతీ లావాదేవీలకు సంబంధించి అవకతవకలకు పాల్పడ్డారని, దీనిపై విచారణ జరిపించాలని కొంతమంది పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికార పార్టీ నేతలు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పత్రాలను శనివారం ఎంపిడిఒ మురళీగంగాధర్‌కు అందించారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా అవకతవకలపై బహిరంగ విచారణ జరిపాలని ఫిర్యాదులో కోరారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి వెంకటరాజును వివరణ కోరగా పంచాయతీ పాలకవర్గం అనుమతితో నిబంధనలకు లోబడి సచివాలయ ఉద్యోగుల సమక్షంలో చెరువులో చేప పిల్లలు వేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి స్వీయ చిత్రాలు కూడా తన వద్ద ఉన్నాయని వెల్లడించారు. తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తమని ఖండించారు.

నిందితుడిని అరెస్టు చేయాలి

వీరవాసరం : రాయకుదురు సర్పంచి గెడ్డంభారతీ భాస్కరరావును దూషించిన పెద్దిరాజును అరెస్టు చేయకపోతే రాయకుదురు పంచాయతీ వద్ద రిలే నిరాహారదీక్ష చేపడతామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ హెచ్చరించారు. సర్పంచి గెడ్డం భారతీభాస్కరరావు శనివారం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

సగంచెరువులో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని సగంచెరువు గ్రామంలో మేడపాడు పిహెచ్‌పి వైద్యాధికారి డాక్టర్ భారతి శనివారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులను పరీక్షించి మందులు అందజేశారు. గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి హారిక, ఎఎన్ఎం నాగమణి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము - చెరుకుమిల్లి

రి.క.నెం. 03/2023 **టెండరు నోటీసు** తేది. 25-03-2023

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, చెరుకుమిల్లి గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి ది.31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నది. సదరు టెండర్లను ది.27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరవబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ.50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరములు	ధరావత్తు
1	పారిశుధ్య పనులు నిర్వహణకు 2 పోస్టులు	రూ.50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ.50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ.50/-లు

నోట్: గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **వి.ప్రభావతి,** పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, చెరుకుమిల్లి, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా.

'రాహుల్ గాంధీపై అనర్హత వేటు సరికాదు'

తణుకు: రాహుల్ గాంధీపై అనర్హత వేటుపై కాంగ్రెస్ తణుకు నియోజవర్గ ఆధ్వర్యంలో స్థానిక నరేంద్ర సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మారినేడి బాబ్జి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఉరి తీసిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పడలే రామారావు పాల్గొన్నారు.

కాళ్ల : కాళ్లలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంకెం సీతారాం ఆధ్వర్యంలో రహదారిపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోము నాగ కేశవ, హనుమంతు, కొల్లి సత్యశ్రీనివాస్, పి.సురేష్, జి.జోషి, కిరణ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాల కృష్ణంరాజు ఆధ్వర్యంలో కాళ్లకూరులో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రా పార్ధు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలి

గణపవరం: జగనన్న ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.ఆరు లక్షలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం కోరారు. శనివారం పిప్పరలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి మండల కమిటీ నాయకులు చిన్నం చిన్న నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. బలరాం మాట్లాడుతూ జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. శివారు భూములకు సాగు నీరు అందించేలా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ ఐదో తేదీన చలో ఢిల్లీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి, నాయకులు పి.గోవిందు, ఎస్.సంజీవిరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలి

పాలకోడేరు :పాలకోడేరు, విస్సాకోడేరు గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులంతా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా అధికారులు, స్థానిక నాయకులు కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ డిఇ బివి.రమణ సూచించారు. మండలంలో గృహ నిర్మాణ పనుల ప్రగతిపై మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలం పొందిన ప్రతి లబ్ధిదారులు ఇంటి నిర్మాణలు ప్రారంభించేలా సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు చర్యలు తీసుకోవాలన్నారు.

In The Court Of The 15th Addl. District Judge :: Nuzvid
A.S.No. 14/2020

Naidu Koteswara Rao, S/o. Seetharamaiah, Hindu, 64 Years, Cultivation and Resident of Kothapet, Maseedu Veedhi, Nuzvid-521201.
...*Appellant*

Vs

Naidu Venkateswara Rao, S/o. Seethaaramaiah, Hindu, Hindu, 52 Years, Cultivation and resident of Kothapet, Maseedu Veedhi, Nuzvid-521201.
...*Respondent No.1*

NOTICE

Please take nootice that the above said matter is posted to **19-06-2023 at 10:30 A.M. hours before the Hon'ble Court for the appearance** of above named defendant either in person or through their counsel to submit answer to the clai of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR
Advocate for Appellants,
Nuzvid.

మహారాజశ్రీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి తాడేపల్లిగూడెం వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 361/2022

బిట్వీన్:
అద్దేపల్లి రామసుబ్బారావు వగైరాలు **...వాదులు**
మరియు
భీముని వెంకటరమణ వగైరాలు **...ప్రతివాదులు**
టు:
డి-3: భీముని వెంకటరామ సుబ్బారావు, తండ్రి: లేటు అప్పారావు, R/o. కూకట్‌పల్లి, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రం.
డి-9: పంతం సూర్య చంద్ర ప్రభావతి, భర్త: రామకృష్ణ, R/o. శ్యామలానగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా.
డి-13: ముత్యాల గంగారత్నం, భర్త: వెంకట సత్యనారాయణ, R/o. ప్లాటు నెం. జె.ఎఫ్.302, ఇట్టిన నీల అపార్టుమెంటు, అందాపురం, ఎలక్ట్రానిక్ సిటీ పోస్ట్, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం.
డి-14: కరణం రుక్మిణి, భర్త: పెంటారావు, మావుళ్ళమ్మగుడి దగ్గర, భీమవరం, ప॥గో॥జిల్లా.

పై తెల్పిన దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమనులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ముఖముగా మీకు సమను అమలుకు ఆర్డరు అయి ఉన్నది. కావున వాయిదా తేదీ **ది. 04-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరవగలరు.** లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

జి.వి.నాగేశ్వరరావు,
జి.లక్ష్మయ్య,
న్యాయవాదులు, ఏలూరు.

గ్రామ పంచాయతీ కార్యాలయము - మందపాడు

రి.క.నెం. /2023 **టెండరు నోటీసు** తేది. 25-03-2023

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, మందపాడు గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి ది.31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నది. సదరు టెండర్లను ది.27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరవబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ.50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరములు	ధరావత్తు
1	పారిశుధ్య పనులు నిర్వహణకు 1 పోస్టులు	రూ.50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 1 పోస్టులు	రూ.50/-లు
3	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ.50/-లు
4	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ.50/-లు
5	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ.50/-లు

నోట్: గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **శ్రీమతి జి.లలిత కుమారి,** పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, మందపాడు, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

పాలకోడేరు :నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఎంపిడిఒ ఎన్.మురళీగంగాధరరావు సిబ్బందికి సూచించారు. పాలకోడేరు మండల పరిషత్ కార్యాలయంలో ఆయుష్మాన్ భారత్, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, ఆధార్ నవీకరణ తదితర అంశాలపై సచివాలయ సిబ్బంది, అధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ సర్వేని వేగంగా పూర్తి చేయాలని చెప్పారు.

నేరాలు.. ఘోరాలు..

జిన్నూరులో విషాదం

పోడూరు :మండలంలోని జిన్నూరు గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. మామ మృతి చెందిన కొన్ని గంటల్లోనే కోడలు మృతి చెందింది. తండ్రిని, భార్యను కోల్పోయిన వ్యక్తి శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ వెటర్నరీ అసిస్టెంట్ కాటం వెంకట్రావు గుండెపోటుతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు, బంధువులు వెంకట్రావు మృతదేహం వద్ద ఉన్నారు. వెంకట్రావు చిన్న కోడలు కిరణ్మయి ఆహారం తినకుండా ఉండిపోవడంతో శనివారం ఉదయానికి బాగా నీరసపడి 6:30 గంటల సమయంలో కుప్పకూలి కింద పడిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను పాలకొల్లులోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించేసరికి మృతి చెందింది. వెంకట్రావు చిన్న కొడుకు మాణిక్యాలరావు ఒకవైపు తండ్రిని, మరో వైపు భార్యను కోల్పోవడంతో ఆయన శోకసంద్రంలో మునిగిపోయారు. కిరణ్మయి తణుకులో అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. మాణిక్యాలరావు ఒక ప్రయివేట్ కళాశాలలో పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్య మృతి

భర్తకు గాయాలు

వీరవాసరం :నందమూరుగరువు వద్ద జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా భర్తకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెర్కిపాలేనికి చెందిన వేండ్ర పల్లారావు, అతని భార్య వేండ్ర వెంకటలక్ష్మి కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తున్నారు. ఎప్పటిలాగే వారిద్దరు శనివారం నందమూరుగరు వులోని తమ దుకాణం వద్దకు బైక్‌పై బయలుదేరారు. తమ దుకాణం వద్దకు చేరుకునే క్రమంలో రోడ్డుకు ఇటువైపు నుంచి అటువైపు వెళ్తుండగా కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. గాయాలపాలైన పల్లారావును స్థానికులు భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎఎస్ఐ ధర్మారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) .....విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
27-33-40, మొదటి అంతస్థు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
ఫోన్ : 0866-2571633, 2571634, ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జీలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారి / సెక్యూర్డు క్రెడిటార్ స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ సాయి వైష్ణవి ట్రేడింగ్స్, మేనేజింగ్ పార్టనర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, పార్టనర్ : శ్రీమతి దాకారపు పార్వతి, (ఖాతా నెం.4242008700001107 & 424200IL0000036) **హామీదారు :** శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి దాకారపు పార్వతి, శ్రీమతి నిమ్మగడ్డ భూలక్ష్మి, శ్రీ నలకుర్తి ఇమ్మానుయేల్ బాబు, శ్రీ ఇవటూరి జయరామ్, శ్రీమల్పూరి శ్రీనివాస్, శ్రీమతి మల్పూరి రాజేశ్వరి, శ్రీమతి కట్టా స్వరాజ్యం బ్రాంచ్ ఆఫీస్ : శ్రీనగర్ కాలనీ - 424200

డిమాండ్ నోటీసు తేది : 29-09-2021 ప్రకారం **తేది.08-06-2021** (ఎన్‌పిఎ తేది) నాటికి బకాయి **రూ.5,36,10,724.51 పై.** (అక్షరాల ఐదు కోట్ల ముప్పై ఆరు లక్షల పది వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) మరియు **తేది.01-06-2021** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : **07.12.2021**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : **10.04.2023, సాయంత్రం 4 గం॥ల లోపు** | బిడ్ పెంపుదల మొత్తం **రూ.10,000/-**

ఇ-వేలం తేది, సమయం **11-04-2023** ఉ॥ గం॥ **11.00** నుండి మ॥ గం॥ **2.00** వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ మల్పూరి శ్రీనివాస్ మరియు శ్రీమతి మల్పూరి రాజేశ్వరి గార్ల పేరున గల ఆస్థి : **ఐటమ్ నెం.1 :** ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, నూజివీడు, ద్వారకా రోడ్, రెవెన్యూ వార్డు నెం. 25, ఆర్.యస్.నెం.450/1, ప్రస్తుత సబ్-డివిజన్ ఆర్.యస్.నెం.450/6 లోని సమీప డి.నెం.25-117, క్రొత్త డి.నెం.25-229/1 వద్ద 3767.80 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో 52.95 చ.గ.లకు సమానమైన 44.22 చ.మీ.లు విస్తీర్ణం గాగల అవిభాజ్యపు మరియు అనిర్ధేశపు ఉమ్మడిగా ఏర్పడిన ఆస్థినకు **హద్దులు : తూర్పు :** శ్రీ మాదినేని నరసింహారావు గారిచే అమ్మబడిన ఆస్థి, **దక్షిణం :** 30.00 అ.లు వెడల్పు మున్సిపల్ రోడ్డు కొరకు కొంతమేర మరియు ఇంతియాజ్ బేగం గారి ఆస్థి కొంతమేర, **పడమర :** యన్.యన్.పి.యొక్క ఆస్థి, **ఉత్తరం :** శ్రీ యనమదల వెంకట నరసింహారావు గారి ఆస్థి. **ఐటమ్ నెం.2 :** ఐటమ్‌నెం.1లో తెలిపిన 3767.80 చ.గ.లు విస్తీర్ణంలో గంధర్వ అపార్ట్‌మెంట్స్ అనుపేరు తో నిర్మించిన నిర్మాణము నందు బి-బ్లాకు, 3వ అంతస్థులో, 1025 చ.అ.లు ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో కలిపి స్టిల్ట్ ఫ్లోర్ నందు కేటాయించిన పార్కింగ్ ఏరియాతో గల అన్ని యూజిమెంటరీ హక్కులతో సహా ఉన్న నివాసిత ఫ్లాటు నెం.409 అమ్మకపు దస్తావేజు నెం.8692/2014, తేది.21-11-2014 ప్రకారం యావత్తు ఆస్థినకు **హద్దులు : తూర్పు :** కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఒపెన్ టు స్కై, లిఫ్ట్ & ఫ్లాటు నెం.410, **ఉత్తరం :** శ్రీ యనమదల వెంకట నరసింహారావు గారి ఆస్థి.	రూ. 23.70 లక్షలు	రూ. 2.37 లక్షలు
శ్రీమతి కట్టా స్వరాజ్యం గారి పేరున డాక్యుమెంట్ నెం.608/1985, తేది.09-04-1985 ప్రకారం గల ఆస్థి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, అసెస్‌మెంట్ నెం.5372, ప్రస్తుత సబ్-డివిజన్ ఆర్.యస్.నెం.514/1, డి.నెం.13-264 వద్ద డి.నెం.514/1 లోని ఎ.0.06-3/4 సెంట్లు నివాసిత ఆస్థిగా ఏర్పడిన దానికి సమానమైన 326.70 చ.గ.లు విస్తీర్ణము గల స్థలములో ఉన్న ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనము యావదాస్థినకు **హద్దులు : తూర్పు :** శ్రీ దొడ్డపనేని గారి భూమి, **దక్షిణం :** నాగార్జున సాగర్ కెనాల్, **పడమర :** 24.00 అ.లు కాలనీ రోడ్డు, **ఉత్తరం :** ఇతరుల ఆస్థి.	రూ. 31.40 లక్షలు	రూ. 3.14 లక్షలు
శ్రీ ఇవటూరి జయరామ్ గారి పేరున డాక్యుమెంట్ నెం.5675/2013, తేది.24-12-2013 ప్రకారం గల ఆస్థి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, బొమ్ములూరు గ్రామ పంచాయితీ, గంగాధరపురం గ్రామం, ఆర్.యస్.నెం.5/3 లోని ప్లాటు నెం.10 (తూర్పు భాగము) నందు 157.75 (135.90 చ.మీ.లు) విస్తీర్ణం నివాసిత ఆస్థిగా ఏర్పడిన స్థలము నందలి డి.నెం.4-11-4ఎ తో గల క్రింద మరియు మొదటి అంతస్థులతో కూడిన ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనముగా గల యావదాస్థినకు **హద్దులు : తూర్పు :** 24.00 అ.లు వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాటు నెం.11, **పడమర :** శ్రీమతి త్రిపురనేని లక్ష్మి గారి యొక్క ఆస్థి, **ఉత్తరం :** ప్లాటు నెం.9.	రూ. 32.00 లక్షలు	రూ. 3.20 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :
1. **సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తెలిపిన తదుపరి నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.**
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరములమేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.11-04-2023, ఉదయం గం.11-00 ల నుండి మధ్యాహ్నం గం.2-00 ల వరకు** నిర్వహించెదరు.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ibapi.in , https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/ , www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 24-03-2023
ప్రదేశం : విజయవాడ

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/-అధీకృత అధికారి,
పంజాబ్ నేషనల్ బ్యాంక్

గ్రామపంచాయతీ కార్యాలయము - అజ్జమూరు

టెండరు నోటీసు

రి.క. నెం. /2023 తేది.25-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, అజ్జమూరు గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 2 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు 1	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **జి.వి.దుర్గారావు,** పంచాయతీ కార్యదర్శి
అజ్జమూరు, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయము - అయిభీమవరం

రి.క.నెం. /2023 **టెండరు నోటీసు** తేది. 25-03-2023

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, అయి భీమవరం గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి ది.31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నది. సదరు టెండర్లను ది.27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరవబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ.100/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరములు	ధరావత్తు
1	పారిశుధ్య పనులు నిర్వహణకు 3 పోస్టులు	రూ.100/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ.100/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు 1	రూ.100/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు 1	రూ.100/-లు
5	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు 1	రూ.100/-లు

నోట్: గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **వి.అచ్చారావు,** పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, అయిభీమవరం, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా.